క్లుప్తంగా

సీసీ కెమెరాల అందజేత

తొర్రూరు రూరల్: గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ బడులను మనమే బాగు చేసుకోవాలని ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య కోరారు. శుక్రవారం మండలంలోని వెలికట్ట ప్రభుత్వ పాఠశాలకు దీకొండ శ్రీనివాస్‌గౌడ్ తన సొంత ఖర్చులతో సీసీ కెమెరాలను బహూకరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు పోగు శ్రీనుబాబు, ఉమాదేవి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు..

మారనున్న నెల్లికుదురు రూపురేఖలు

నెల్లికుదురు: ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్, ఎంపీ బలరాం నాయక్ చొరవతో వేం నరేందర్‌రెడ్డి సహకారంతో నెల్లికుదురు రూపు రేఖలు మారనున్నాయని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎదళ్ల యాదవరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. శిథిలావస్థలో ఉన్న విశ్రాంతి భవనంతోపాటు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి రూ.3.35కోట్లు మంజూరు చేయడంపై కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మొక్కల పెంపకాన్ని బాధ్యతగా తీసుకోవాలి

బయ్యారం: పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కల పెంపకంను విద్యార్థులు తమ బాధ్యతగా తీసుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఏవీ నరేంద్రరాజు అన్నారు. ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ పీఓ సంతోష్‌కుమార్, అధ్యాపకులు కుమారస్వామి, గిరి, స్నేహ, సరిత, బాబులాల్, సదాశివుడు, రాజేష్, భాస్కర్ రాజు పాల్గొన్నారు.

జిల్లా అధ్యక్షుడిగా సైదులు



నెహ్రూసెంటర్: మహబూబాబాద్ జిల్లా ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ యూనియన్ జిల్లా అధ్యక్షుడిగా బంధు సైదులు, గౌరవ అధ్యక్షుడిగా వెంకటరెడ్డి ఎన్నికయ్యారు. జిల్లా కేంద్రంలోని ఎస్‌ఆర్ ఫంక్షన్ హాల్‌లో యూనియన్ జిల్లా కమిటీ సమావేశం శుక్రవారం నిర్వహించారు.

ఆర్థికాభివృద్ధి సాధించాలి

మహబూబాబాద్ రూరల్: మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని సెర్ప్ ఐకేపీ ఏపీఎం తిలక్ అన్నారు. మహిళా శక్తి సంబురాల్లో భాగంగా మహబూబాబాద్ మండలంలోని కంబాలపల్లి గ్రామంలో స్వయం సహాయక సంఘాల మహిళలతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం తిలక్ మాట్లాడుతూ మహిళా సంఘ సభ్యుల విజయాలు, భవిష్యత్ ప్రణాళిక గురించి చర్చించారు.

బీసీ రిజర్వేషన్‌పై హర్షం

పెద్దవంగర: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షణీయమని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోనగిరి లింగమూర్తి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు.

చిన్నగూడూరు/కొత్తగూడ: రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42శాతం కేటాయించడాన్ని కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వర్లు, నగేష్, సారయ్య, మొగిలి, రంజిత్, రాజేశ్వర్, రమేష్ పాల్గొన్నారు.

బాల్యవివాహాలు నేరం

కురవి: బాల్యవివాహాలు చట్ట విరుద్ధమని షార్ జీఆర్‌సీ స్వచ్ఛంద సంస్థ కౌన్సిలర్ శ్రీలత అన్నారు. శుక్రవారం మండలంలోని కొత్తూరు(జీ) గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో సీసీ మంజుల, వీఓ అధ్యక్షురాలు పద్మ, ఉమామహేశ్వరీ పాల్గొన్నారు.

వైజ్ఞానిక తరగతులు

మహబూబాబాద్ అర్బన్: ఈనెల 12, 13 తేదీల్లో కరీంనగర్ జిల్లాలో జరగనున్న పీడీఎస్‌యూ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక తరగతులను జయప్రదం చేయాలని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి బొట్ల గౌతం పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో సంఘ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో బానోతు నందీశ్వర్, నరేందర్, రవీందర్, శ్యామ్, రఫీ, అనిల్, ప్రసాద్ పాల్గొన్నారు.

టై, బెల్టుల పంపిణీ

మహబూబాబాద్ రూరల్: మండలంలోని సండ్రలగూడెం ప్రాథమిక పాఠశాలలో తెలుగు సమితి ఆఫ్ నేబ్రాస్కా, స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో యూనిఫాం, టై బెల్టులు శుక్రవారం పంపిణీ చేశారు. క్యాక్రమంలో స్ఫూర్తి ఎడ్యుకేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు రామసహాయం శ్రీధర్ రెడ్డి, హెచ్‌ఎం పెనుక అనసూర్య, కాంప్లెక్స్ హెచ్‌ఎం ఉప్పలయ్య, కృష్ణయ్య, లక్ష్మయ్య పాల్గొన్నారు.

సీఐని కలిసిన నాయకులు

మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని టౌన్ సీఐ మహేందర్‌రెడ్డిని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు, నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుక్రవారం సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు చీకటి మహేష్‌గౌడ్, శ్యామ్‌సుందర్ శర్మ, అజయ్, సందీప్, సతీష్, సరోజ, వేణు పాల్గొన్నారు.

అధ్వానంగా కమ్యూనిటీ భవనాలు

- మౌలిక సౌకర్యాలు కరువు
- శుభకార్యాలకు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న దళితులు



హరిజనవాడలో వసతులు లేక నిరుపయోగంగా కమ్యూనిటీ హాల్

మహబూబాబాద్ అర్బన్: వివాహాలు, పుట్టినరోజు, నూతన వస్త్రాలంకరణ, వివిధ శుభకార్యాలకు ఇప్పుడు ఎక్కువశాతం ప్రజలు ఫంక్షన్ హాల్‌ను బుక్ చేసుకుంటున్నారు. నిరుపేద దళితులు శుభకార్యాలు నిర్వహించుకునేందుకు ఫంక్షన్ హాళ్లు కరువయ్యాయి. జిల్లా కేంద్రంలోని హెడ్ క్వార్టర్స్‌లో ఉన్న నిరుపేదల ఫంక్షన్‌హాల్ (అంబేడ్కర్ సామాజిక భవనం) దుస్థితి దయనీయంగా మారింది. గతంలో సీపీఐ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య హయాంలో దళితులకు ఒక కమ్యూనిటీ భవనం ఉండాలనే ఆలోచనతో 1998లో హరిజనవాడలో 500గజాల స్థలంలో సుమారు రూ.2.50లక్షల వ్యయంతో నిర్మించారు. కనీస మౌలిక వసతులు లేకుండా మధ్యలోనే వదిలేశారు. ఇంత వరకు ప్రారంభానికి నోచుకోలేదు.

ఇందిర కాలనీలో 600గజాల స్థలంలో అంబేడ్కర్ కమ్యూనిటీ భవనం నిర్మాణానికి అప్పటి ఎమ్మెల్యే శ్రీరాం భద్రయ్య శంకుస్థాపన చేశారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వంలో అప్పటి మాలోతు కవిత ఆధ్వర్యంలో 2013లో సుమారు రూ.3లక్షల వ్యయంతో నిర్మాణం చేసి, మధ్యలోనే వదిలేశారు. జిల్లా కేంద్రంలోనే దళితుల కాలనీలు ఆరు ఉన్నాయి. హరిజనవాడ, ఇందిరకాలనీ, పత్తిపాక, గుమ్ము నూరు, నందినగర్, హన్మంతురావు కాలనీ, గుల్లకుంట, జగ్జీవన్‌రామ్ కాలనీలు ఉన్నాయి. దళితులకు ఒక రెండు కాలనీలకు మాత్రమే ప్రభుత్వం సగం అంబేడ్కర్ కమ్యూనిట్ భవనం, దళితుల ఫంక్షన్‌హాల్‌ను కేటాయించి వదిలేశారు. అయితే భవనంలో పూర్తి సౌకర్యలు లేక కార్యక్రమలు నిర్వహించేందుకు ఆ ప్రాంత ప్రజలు వెనుకాడుతున్నారు. ప్రజాప్రతినిధులు ఎంపీ పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యే భూక్య మురళీ నాయక్ స్పందించి నిధులు కేటాయించి, నూతన భవనాలు నిర్మించి, వసతులు కల్పించాలని దళితులు కోరుతున్నారు.

నిధులు మంజూరు చేయాలి



జిల్లా కేంద్రంలోని దళితుల నివసిస్తున్న కాలనీలు సుమారు 8 ఉన్నాయి. ఆ ప్రాంతాలలో 50వేల జనాభా కలిగి ఉన్నారు. ఏదైనా ఫంక్షన్ చేసుకోవాలంటే డబ్బులు సరిపోవు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి, నిధులు కేటాయించి అన్ని హంగులతో వసతులు కల్పించి, నూతన భవనాలను నిర్మించాలని కోరుకుంటున్నా.

\- రామచందర్, పాత బజారు

బీఆర్‌ఎస్ అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టాలి

- కాంగ్రెస్ అర్బన్ అధ్యక్షుడు అంజయ్య



మాట్లాడుతున్న అంజయ్య

మహబూబాబాద్: బీఆర్‌ఎస్ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టాలని కాంగ్రెస్ పార్టీ అర్బన్ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించి మాట్లాడారు.. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తాచాటాలన్నారు. కాంగ్రెస్‌ను బలహీనపర్చే కుట్రలు చేస్తున్నారని కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలన్నారు. మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ మంత్రి సీతక్కపై అక్కసు వెల్లబుచ్చుతున్నారని, అది సబబు కాదన్నారు. మాజీ సీఎం కేసీఆర్ ఖజానాను లూటీ చేసి, ఆర్థికవ్యవస్థ దెబ్బతిని రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారన్నారు. ఈ సమావేశంలో నాయకులు ప్రసాద్, రాజేశ్వర్, ఆసిఫ్ దేవ్ సింగ్, సలీం పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను నెరవేర్చాలి

నెల్లికుదురు/బయ్యారం: ఎన్నికల ముందు వికలాంగులు, వితంతువులు, వృద్ధులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి పోలేపాక ప్రవీణ్ మాదిగ డిమాండ్ చేశారు. మండల కేంద్రలోని విశ్రాంతి భవనంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. వీహెచ్‌పీఎస్ హక్కుల కోసం హైదరాబాద్‌లో ఈనెల 13న జరిగే మహాగర్జన సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చెడుపాక లక్ష్మణ్, నాయకులు యాకయ్య, వెంకటేశ్వర్లు, బైగళ్ల సహదేవ్, వెంకటేశ్వరు పాల్గొన్నారు.

గూడూరు: ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ జిల్లా ఇన్‌చార్జ్ మిడతపల్లి యాకయ్య కోరారు. మండల కేంద్రం శివారు వడ్డెరగూడెంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. మంద కృష్ణమాదిగ ఈనెల 13వ తేదీన మానుకోట జిల్లాకు వస్తున్నారని వృద్ధులు, వితంతువులు, వికలాంగులు అధిక సంఖ్యలో హాజరై స్వాగతం పలకాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు రుద్ర తిరుపతి, బుడిగె శ్రీరాములు, దేవేందర్, వెంకటనారాయణ పాల్గొన్నారు.

గుంజేడు ముసలమ్మ జాతర

తొర్రూరు రూరల్: మండలంలోని గుర్తూరు గ్రామంలో గుంజేడు ముసలమ్మ జాతర వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బోనాలతో డప్పుచప్పళ్ల నడుమ ఆటపాటలు, శివసత్తులతో నృత్యాలు చేస్తూ ఆలయానికి చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

ఝాన్సీరెడ్డిని విమర్శించే స్థాయి లేదు



మాట్లాడుతున్న నాయకులు

తొర్రూరు: పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం నిరంతరం పని చేస్తున్న టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీరెడ్డిని విమర్శించే స్థాయి మార్కెట్ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డికి లేదని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, మండల మాజీ అధ్యక్షులు జక్కుల రాంరెడ్డి, చెవిటి సుధాకర్ అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో పాత, కొత్త తేడా లేకుండా అందరికి సమాన గౌరవం, విలువలు ఇస్తూ ముందుకు పోతున్న ఝాన్సీరెడ్డిపై హనుమాండ్ల తిరుపతిరెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు కందాడి అశోక్‌రెడ్డి, కాటం మల్లారెడ్డి, దేవేందర్‌రాజు, హరీశ్, మధు, రమేష్, సతీష్ పాల్గొన్నారు.

కరకట్ట కబ్జా చేసిన వ్యక్తిపై చర్య తీసుకోవాలి



ఆందోళన చేస్తున్న బాధితులు

మరిపెడ రూరల్: మండలంలోని గుండెపుడి గ్రామ శివారు ఊడుగుల కుంట అలుగు కరకట్టను ధ్వంసం చేయడంతోపాటు స్థలం కబ్జా చేసి దిగువ రైతులకు కట్ట దారి లేకుండా చేసిన వ్యక్తిపై చర్య తీసుకోవాలని బాధిత రైతులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం కరకట్ట వద్ద బాధిత రైతులు మద్ది సత్తెమ్మ, మద్ది వెంకట్‌రెడ్డి, నరేష్‌రెడ్డి తదితరులు నిరసన వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన యామిని శ్రీధర్ అనే వ్యక్తి గత ఏడాది రాత్రికి రాత్రే కంట కరకట్టను జేసీబీ, తన అనుచరులతో కలిసి పూర్తిగా ధ్వంసం చేశాడన్నారు. కరకట్ట కింద తేలిన సుమారు 10గుంటల స్థలాన్ని కబ్జా చేసి ఫెన్సింగ్, గేటు ఏర్పాటు చేసుకున్నాడని ఆరోపించారు. దీంతో తమ వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లే దారిలేకుండా పోయిందని వారు వాపోయారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం



డోర్నకల్: ఆర్థికసాయం చేస్తున్న ఉద్యోగులు

డోర్నకల్: కొద్దిరోజుల క్రితం మున్నేరువాగులో మునిగి మృతి చెందిన రైల్వే మేనేజర్(గార్డు) ఎర్రశెట్టి సందీప్ కుటుంబానికి సహచర ఉద్యోగులు ఆర్థిక సహాయం అందించారు. మజ్దూర్ యూనియన్‌తోపాటు రైల్వే ఉద్యోగులు రూ.6,49,803 ఆర్థికసాయం శుక్రవారం డోర్నకల్‌లో జరిగిన సందీప్ సంతాపసభలో మృతుడి తండ్రి నర్సింహరావుకు అందించారు. కార్యక్రమంలో డోర్నకల్ స్టేషన్ సూపరింటెండెంట్ శోభన్‌ప్రసాద్, చరణ్‌నాయక్, అంజియాదవ్, సైదేశ్వర్, జంద్యాల సంపత్ పాల్గొన్నారు.

రూ.70వేల ఆర్థికసాయం

కేసముద్రం: మండలంలోని బేరువాడ గ్రామానికి చెందిన గుండా ఆనంద్ అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ మేరకు స్పందించిన కేసముద్రంస్టేషన్ జెడ్పీ హైస్కూల్‌కి చెందిన 1997–98 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు కలిసి భాదిత కుటుంబానికి రూ.70వేల ఫిక్స్‌డ్ బాండ్ శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో బాల్య మిత్రులు శాగంటి రాములు, గడిపెల్లి వెంకన్న, గొట్టం లక్ష్మణ్, చిలువేరు సమ్మయ్యగౌడ్, అల్లీ అశోక్, గొట్టం సుభాష్ పాల్గొన్నారు.

ఏజెన్సీలో వడ్డీ వ్యాపారుల దందా



మాట్లాడుతున్న ఐలయ్య

బయ్యారం: ఏజెన్సీలో ఎలాంటి అనుమతులు లేకుండా జీరో దందాకు పాల్పడుతున్న వడ్డీ వ్యాపారులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య డిమాండ్ చేశారు. మండలంలోని కంబాలపల్లిలో శుక్రవారం నిర్వహించిన ఏజెన్సీ ప్రాంత రైతుల సదస్సును ఉద్దేశించి ఆయన మాట్లాడారు. బయ్యారం, గంగారం, కొత్తగూడ మండలాల పరిధిలోని గ్రామాల్లో వడ్డీవ్యాపారుల దందా పెరిగిపోయిందన్నారు. వ్యాపారులు తమ ఇష్టానుసారంగా వడ్డీని వసూలు చేస్తున్నారన్నారు. వడ్డీ వ్యాపారుల వలలో చిక్కిన రైతులు బయటకు రాలేక చివరకు భూములు అమ్ముకొని అప్పులు కట్టాల్సి వస్తుందన్నారు. ఈ సదస్సులో నాయకులు బండారి ఐలయ్య, వెంకటేశ్వర్లు, యాకన్న, మురళీకృష్ణ, భిక్షం, నర్సింహా, నాగేశ్వరరావు, రాకేష్, భిక్షపతి పాల్గొన్నారు.

చెట్లు నరికి భూ కబ్జా

గూడూరు: మండలంలోని గంగదేవితండాలో గంగమ్మతల్లి గుట్ట చుట్టూ ఉన్న టేకు, ఇతర చెట్లను నరికి ఆయిల్‌పాం చెట్లను నాటిన గుర్రం నాగేశ్వర్‌రావు అనే వ్యక్తిపై చట్ట పరమైన చర్య తీసుకోవాలని ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసూనాయక్, జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం వారు మాట్లాడారు. లంబాడ గిరిజనుల ఆరాధ్యదైవమైన గంగమ్మతల్లి గుట్ట చుట్టూ టేకు చెట్లు, ఇతర చెట్లను గుర్రం నాగేశ్వర్‌రావు అనే వ్యక్తి కబ్జా చేస్తూ, జేసీబీలతో రాత్రికి రాత్రే తొలగించి, అందులో ఆయిల్‌పాం మొక్కలు నాటాడన్నారు. రెవెన్యూ అధికారులు స్పందించి గతంలో గంగమ్మతల్లి దేవాలయ పరిధిలో ఉన్న భూమికి హద్దులు నాటించి లంబాడీలకు న్యాయం చేయాలని, భూమిని కబ్జా చేస్తున్న వ్యక్తిపై చర్య తీసుకోవాలని కోరుతూ తహసీల్దార్ నాగభవానికి, అనంతరం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణ, మంగ్య, లక్ష్మ, కిషన్, హచ్చ, హుస్సేన్ పాల్గొన్నారు.

హైవేపై గుంతల పూడ్చివేత



గుంతలను పూడ్చిస్తున్న ఉపాధ్యాయులు

మరిపెడ రూరల్: మరిపెడ మండలం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు హైవేపై గుంతలను పూడ్చి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సామల దయాకర్ ఆధ్వర్యంలో విరామ సమయంలో ఉపాధ్యాయులతో వచ్చి హైవేపై గుంతలను మట్టి పోసి మరమ్మతులు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. ఇంక ఎంతమంది ప్రాణాలు పోతే సంబంధిత అధికారులు స్పందిస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేందర్, నగేష్, రాము, వెంకటేశ్వర్లు, రామచంద్రుడు, భాష, ఉపేందర్, రమేష్, నరేష్, శ్రీనివాస్, శేఖర్ పాల్గొన్నారు.

తెగుళ్లనుంచి పంటలను రక్షించుకోవాలి



మాట్లాడుతున్న సైంటిస్ట్ టి.సింగ్

కురవి: మిరప పంటను సాగు చేసే రైతులు పంటకలు సోకే తెగుళ్ల నుంచి రక్షించుకోవాలని సీనియర్ సైంటిస్ట్ ఎస్టీ సబ్‌ప్లాన్ ఇన్‌చార్జ్ టి.సింగ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మిరప సాగులో మేలైన వ్యవసాయ పద్ధతులపై రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని భారతీయ ఉద్యాన పరిశోధన సంస్థ ఐఐహెచ్‌ఆర్ బెంగుళూరు నేతృత్వంలో మల్యాల కేవీకే హెచ్‌ఆర్‌ఎస్ సహకారంతో నిర్వహించారు. ఆర్కా తేజస్వి హైబ్రిడ్ విత్తనాలను 50మంది రైతులకు 50ఎకరాలకు సరిపడా పంపిణీ చేశారు. కూరగాయల విత్తనాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీనియర్ సైంటిస్ట్ పొన్నం నరేష్, మరిపెడ ఏడీఏ విజయ్‌చంద్ర, ఏఓ నరసింహారావు, ఏఈఓలు రాజేశ్వరీ, దేవా పాల్గొన్నారు.

రోజంతా నిల్చుంటే రెండే బస్తాలు..

- యూరియా కోసం రైతుల కష్టాలు



యూరియా కోసం బారులుదీరిన రైతులు (ఫైల్)

కొత్తగూడ: ఏజెన్సీ మండలాల్లో యూరియా బస్తాల కోసం రైతులు పడరానిపాట్లు పడుతున్నారు. మారు మూల గ్రామాల నుంచి తెల్లవారే సరికే పొగుళ్లపల్లి పీఏసీఎస్ వద్దకు చేరుకుని పడిగాపులు కాస్తున్నారు. ఇలా రోజంతా పడి కాపులు కాస్తే ఒకరికి కేవలం రెండు బస్తాలు మాత్రమే లభిస్తుండటంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్తగూడ, గంగారం మండలాల రైతులు మొత్తం పొగుళ్లపల్లి పీఏసీఎస్ వద్దకే వస్తున్నారు. అధికారిక లెక్కల ప్రకారం ప్రతీ ఖరీఫ్ సీజన్‌కు కొత్తగూడ మండలానికి 18వేల టన్నులు, గంగారం మండలానికి 12వేల టన్నుల యూరియా అవసరం ఉంటుంది. ప్రతీ ఏడాది ఇప్పటి వరకు కనీసం 15వేల టన్నుల యూరియా దిగుమతి అయ్యేది. ప్రస్తుతం రెండు మండలాలకు కలిపి కేవలం 400 టన్నులు మాత్రమే వచ్చింది. వస్తున్న యూరియా వచ్చిన ప్రతీ రైతుకు అందాలని ఒక వ్యక్తికి రెండు బస్తాలు మాత్రమే ఇవ్వాలని మార్క్‌ఫెడ్ అధికారులు ఆదేశించినట్లు సొసైటీ సిబ్బంది తెలిపుతున్నారు. గంగారం మండల రైతులకు మాత్రం ఒకరికి 5బస్తాలు ఇస్తున్నట్లు తెలిపారు. రెండు బస్తాల యూరియా తీసుకున్న వ్యక్తి ఒక నానో యూరియా తప్పనిసరి తీసుకోవాలనే కండిషన్ పెడుతున్నట్లు తెలిసింది.

నానో యూరియా వాడుకోవాలి

యూరియా కోసం రైతులు ఆందోళన చెందవద్దని మండల వ్యవసాయాధికారి ఉదయ్ తెలిపారు. సరిపోను యూరియా వస్తుందని ఉన్నతాధికారులు తెలిపినట్లు వివరించారు. వెంటనే కావాలి అనుకున్న వారు నానో యూరియా వాడుకోవాలని సూచించారు.

యూరియా దొరకడం లేదు



నేను 9ఎకరాల మొక్కజొన్న వేశాను. సుమారుగా 25బస్తాల యూరియా అవసరం ఉంటుంది. మా మండలంలోని ఏ వ్యాపారి వద్ద యూరియా దొరకడం లేదు. అందుకే తెల్లవారుజామున అయిదు గంటలకే సొసైటీ వద్దకు వచ్చా. ఏం చేయాలో తెలియడం లేదు.

\- సువర్ణపాక సమ్మయ్య, రైతు

సంక్షిప్త సమాచారం

పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టాలి

కురవి: అన్ని ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్ అన్నారు. శుక్రవారం సీరోలు మండల కేంద్రంతోపాటు కాంపల్లి, కొత్తూరు(సీ), చింతపల్లి పాఠశాలల్లో నిర్వహించిన సమావేశాల్లో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో భాస్కర్‌రావు, కృష్ణాకర్‌రెడ్డి, మంజుల, కల్యాణ్ పాల్గొన్నారు.

కేసులు ఎత్తివేయాలి

నెహ్రూసెంటర్: బీఆర్‌ఎస్ పదేళ్ల పాలనలో ఉద్యమకారులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేసేలా రాష్ట్ర ప్రభుత్వం చర్య తీసుకోవాలని సీపీఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్ డిమాండ్ చేశారు. ఆర్టీసీ ఉద్యమ కేసులో భాగంగా శుక్రవారం కోర్టుకు హాజరయ్యారు. కార్యక్రమంలో రేషపల్లి నవీన్, శ్రావన్, సాంబలక్ష్మీ, పద్మ, పాల్, షంషీర్, కోన సత్యం, వెంకన్న, అలీమా, మాధవి, బిచ్చా, ఐలయ్య పాల్గొన్నారు.

గ్రామసభ

మరిపెడ రూరల్: మరిపెడ మండలం అబ్బాయిపాలెంలో కార్యదర్శి శ్రీలక్ష్మి అధ్యక్షతన శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీఓ సోమ్లానాయక్ గ్రామాభివృద్ధిలో భాగంగా పలు అంశాలను సభలో ప్రస్తావించారు.

షాదీఖానా మంజూరుపై హర్షం

కేసముద్రం: కేసముద్రానికి ఉర్దూ ఘర్ షాదీఖానా మంజూరు చేయడంపై శుక్రవారం మున్సిపల్ కేంద్రంలో ముస్లింలు హర్షం వ్యక్తం చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో షాదీఖానా మండల అధ్యక్షుడు ఎండి.రజాఖ్‌ఖాన్, కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ జలాల్ షరీఫ్, ప్రధాన కార్యదర్శి ఎండి.రఫీ, షేక్ హాశం, షేక్ ముజ్జు పాల్గొన్నారు.

రౌండ్ టేబుల్ సమావేశం

కేసముద్రం: మద్దికాయల ఓంకార్ శత జయంతి వార్షికోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలో పౌరహక్కుల పరిరక్షణ–ఓంకార్ పాత్ర అనే అంశంపై ఎంసీపీ(యూ) ఆధ్వర్యంలో శుక్రవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు బొబ్బాల యాకుబ్‌రెడ్డి, కంచ వెంకన్న, నూకల ఉపేందర్, చొప్పరి శేఖర్, ఆవుల కట్టయ్య, మందుల కృష్ణమూర్తి పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలు ప్రశంసనీయం



పెద్దవంగర: సేవా తరుణి సేవా కార్యక్రమాలు ప్రశంసనీయని ఎంఈఓ బుదారపు శ్రీనివాస్ అన్నారు. తొర్రూరు లయన్స్ క్లబ్ ఆఫ్ సేవా తరుణి ఆధ్వర్యంలో మండలంలోని కొరిపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు, వాటర్ బాటిళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల తనిఖీ

కేసముద్రం: మున్సిపాలిటీ కేంద్రంలోని పలు ఎరువుల దుకాణాలను ఏడీఏ అజ్మీరా శ్రీనివాస్‌రావు శుక్రవారం తనిఖీ చేశారు. ఈ మేరకు ఎరువుల దుకాణాల్లో స్టాక్ రిజిస్టర్లను, బిల్ బుక్కులు పరిశీలించారు.

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

గార్ల: ఆరోగ్యవంతమైన జనాభాలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమైందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ నాగూర్ అన్నారు. శుక్రవారం స్థానిక డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు.

యోగా గది ప్రారంభం

కురవి: మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో ఫిజికల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న రాగం వీరభద్రం తన సొంత ఖర్చులు రూ.5వేలతో పాఠశాలలో యోగా గదిని ఏర్పాటు చేయగా శుక్రవారం పాఠశాల హెచ్‌ఎం ఎండీ వాహిద్ ప్రారంభించారు.

రాకపోకలు పునరుద్ధరించాలి

డోర్నకల్: గుండ్రాతిమడుగు, అనంతారం రైలుమార్గంలో 84వ లెవల్ క్రాసింగ్ గేటు నుంచి రాకపోకలు పునరుద్ధరించాలని డీఆర్‌యూసీసీ సభ్యులు జర్పుల లచ్చిరాంనాయక్ కోరారు. శుక్రవారం 84ఎల్‌సీ గేటును పరిశీలించిన లచ్చిరాం నాయక్ మాట్లాడారు.

వ్యక్తి ఆత్మహత్య

డోర్నకల్: మండలంలోని దుబ్బతండాకు చెందిన ఓ వ్యక్తి కుటుంబ కలహాల నేపథ్యంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై గడ్డం ఉమ తెలిపిన వివరాల ప్రకారం దుబ్బతండాకు చెందిన బానోత్ నరేష్(29) కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కుటుంబ తాగాదాల నేపథ్యంలో శుక్రవారం చెట్టుకు ఉరేసుకుని మృతి చెందాడు. మృతుడి తండ్రి రాంచంద్రు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి భార్య, కుమార్తె ఉన్నారు.

విద్యుత్‌తో జాగ్రత్తగా ఉండాలి

బయ్యారం: వర్షాకాలంలో విద్యుత్‌తో రైతులు జాగ్రత్తగా ఉండాలని విద్యుత్‌శాఖ డీఈ టెక్నికల్ (సేఫ్టీ ఆఫీసర్) హీరాలాల్ రైతులకు సూచించారు. పొలంబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బయ్యారంలో రైతులకు విద్యుత్ ప్రమాదాల నివారణపై ఆయన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఈ సుమన్, రైతులు పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ

మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని ఏటిగడ్డతండాలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు దుస్తులు, నోట్స్‌లు, పెన్నులను టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో ప్రైవేట్ దుస్తుల షాపుల నిర్వాహకులు శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ వార్డు కౌన్సిలర్ లక్ష్మి, రవి, మైస శ్రీనివాస్, తోడేటి వెంకన్న పాల్గొన్నారు.

కంటి వైద్యశిబిరం

కేసముద్రం: మున్సిపల్ పరిధి గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో లయన్స్ క్లబ్, మానుకోట ఆధ్వర్యంలో శ్రీసత్యలైన్స్ కంటి ఆసుపత్రి సహకారంతో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు పరికిపండ్ల అశోక్, డాక్టర్ దారావత్ రెడ్యానాయక్, వైద్య నిపుణులు అఖిల్, గణేష్, సుమన్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

పెద్దవంగర: సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలని ఎస్‌బీఐ మేనేజర్ ప్రవీన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల్లోని విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మైనర్లు వాహనాలు నడిపితే కేసులు



అవగాహన కల్పిస్తున్న షీటీం ఎస్సై సునంద

గార్ల: బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలు, బాలికల హక్కులు, చట్టాల గురించి షీ టీం ఎస్సై సునంద శుక్రవారం బాలబాలికలకు అవగాహన కల్పించారు. గార్లలోని బాలికోన్నత పాఠశాలలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీస్ కళాజాత బృందంచే కళాజాత ప్రదర్శన ద్వారా సైబర్ క్రైం, మైనర్ డ్రైవింగ్, హెల్మెట్ ధరించడం పై విద్యార్థులకు వివరించారు. మైనర్లు వాహనాలు నడిపిన సమయంలో రోడ్డు ప్రమాదాలు జరిగితే, మైనర్‌తోపాటు అతని తండ్రిపై కూడా కేసులు నమోదు చేస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్సై ఎస్‌కె రియాజ్‌పాషా, హెచ్‌ఎంలు సుందర్‌కుమార్, శీలంశెట్టి వెంకటేశ్వర్లు, రమేష్, ఉపాధ్యాయులు సురేందర్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అంతర్జాతీయ జనాభా దినోత్సవం



బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపాల్

తొర్రూరు: డివిజన్ కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో అంతర్జాతీయ జనాభా దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం జనాభా పెరగడం, తగ్గడం ద్వారా వచ్చే లాభాలు, నష్టాలపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులను అందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శైలజ, అధ్యాపకులు పాల్గొన్నారు. డివిజన్ కేంద్రంలోని రోహిత్ పిల్లల ఆస్పత్రిలో అంతర్జాతీయ జనాభా దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ రాంనర్సయ్య, ప్రతినిధులు డాక్టర్ కిరణ్‌కుమార్, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.